278) సౌరాష్ట్ర

ప॥ ఎట్టు గడియించె నమ్మ యీవలపు । పుట్టించి నటువంటి పూటకాపుమరుండు ॥

చ॥ తడబాటు నాలికకు తలకు మానంబునకు । నొడబాటు మఱపులకు నుదుటు దలపులకు ।
కడువేడుకలు కోరికలకు భయ మాసలకు । బెడిదంపు గోపంబు బిత్తరి చూపులకు ॥

చ॥ అతి ముదము చింతలకును అలపు గర్వంబునకు । మితిలేని తాపంబు మెత్తని తనువునకు ।
రతి గమ్మ చెమటలకు రచన విరహంబునకు । ధృతి లేమి మనసునకు గతి గమనమునకు ॥

చ॥ కురులు నెన్నుదుటికిని గుఱుతు లధరంబునకు । మురిపెంపు జిఱునగవు ముద్దు మోమునకు ।
దిరమైన వేడుకలు తిరువేంకటేశునకు । బరిణాపు మాటలివి పడతు లిందరికి ॥